# Telephone conversation between Prime Minister and President of Philippines

June 09, 2020

## ప్రధాన మంత్రి మరియు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మధ్య టెలిఫోన్ సంభాషణ

జూన్ 09, 2020

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు గౌరవనీయ రోడ్రిగో డ్యుటెర్టెతో ప్రధాన మంత్రి నేడు టెలిఫోన్‌లో మాట్లాడారు, అలాగే కోవిడ్-19 మహమ్మారి కారణంగా నెలకొన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇరు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు.

ఇరు దేశాల్లో ఉన్న తమ పౌరుల సంక్షేమం కోసం అలాగే ప్రస్తుత ఆరోగ్య సంక్షోభం సమయంలో వారిని స్వదేశాలను పంపడంలో విస్తృతమైన సహకారానికి గాను ఇరు నేతలు ప్రశంసలు కురిపించారు. ఫిలిప్పీన్స్‌కు అత్యవసర ఔషధ ఉత్పత్తుల సరఫరాను భారత్ కొనసాగిస్తుండటాన్ని కూడా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు కొనియాడారు.

మమమ్మారిపై పోరాటంలో ఫిలిప్పీన్స్‌కు సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందని అధ్యక్షుడు డ్యటెర్టెకు ప్రధాన మంత్రి భరోసానిచ్చారు. చౌక ఔషధ ఉత్పత్తులను తయారు చేసే సామర్థ్యం భారత్ సొంతమని ప్రధాని నొక్కిచెబుతూ, అలాగే వ్యాక్సిన్ను గనుక కనుగొంటే, మొత్తం మానవాళి కోసం వీటిని అందజేసే ప్రయత్నాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

రక్షణ సహకారంతో పాటు ద్వైపాక్షిక బంధం విషయంలో అన్ని అంశాల్లో ఇటీవలి సంవత్సరాల్లో నెలకొన్న పురోగతి పట్ల నాయకులు తమ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఫిలిప్పీన్స్‌ను భారత్ ఒక కీలక భాగస్వామిగా పరిగణిస్తోందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు.

రానున్న ఫిలిప్పీన్స్ జాతీయ దినాన్ని పురస్కరించుకొని గౌరవనీయ అధ్యక్షుడు డ్యటెర్టె మరియు ఆ దేశ ప్రజలకు ప్రధాన మంత్రి తన శుభాకాంక్షలను తెలియజేశారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 09, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.